# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 207 పేజీలు - 08 శుక్రవారం 20 జూన్ 2025


## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సోనియా గాంధీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఉదర సమస్యలతో బాధపడుతున్న ఆమె జూన్ 15న ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా చికిత్స పొందిన సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడటంతో ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందని, డిశ్చార్జ్ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియా గాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆసుపత్రిలో చేరారు. ఈ నెల 9వ తేదీన ఇదే ఆసుపత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న సోనియా గాంధీకి వైద్యులు చికిత్స అందించారు.



## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

- విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి
- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 19:** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ మిగతావి 2లో



## మెట్రో రెండో దశకు అనుమతించండి

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం
- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 19:** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిగతావి 2లో

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

- పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 19:** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి మిగతావి 2లో



## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

- ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు


**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు మిగతావి 2లో

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా..?

- సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తుననామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట మిగతావి 2లో



## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

- మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

**తొలి అక్షరం/వాషింగ్టన్,జూన్ 19:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. మిగతావి 2లో

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..?

- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా..?
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా..?
- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మిగతావి 2లో

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

- రైతులకు మంత్రి తుమ్మల సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం మిగతావి 2లో

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

(మొదటి పేజీ తరువాయి)

భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతి పరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నెటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నెటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

(మొదటి పేజీ తరువాయి)

అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## బ్రిడ్జి గుంతలో పడ్డ కారు... ఇద్దరు మృతి

**తొలి అక్షరం/కామారెడ్డి,జూన్19:** ఎల్లారెడ్డి మండలం లోని మల్లయ్యపల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా పోచారం కాలువపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి గుంతలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కారు పడడంతో ఇద్దరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం నర్సింగ్ రావు పల్లి తండాకు చెందిన పీరియ (38), డ్రైవర్, పీరియా (32) ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యుపాలయ్యారు. సోను, వెన్ను, ప్రవీణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నర్సింగరావుపల్లి నుంచి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, డ్రైవర్‌తో కలిసి పెద్దగుట్టకు బుధవారం రాత్రి బయలుదేరారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా సదరు కాంట్రాక్టర్ పోచారం కాల్వపై బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. వాహనాల రాకపోకలకు కాలువలో మట్టిని పోసి దారిని చేశారు. కాగా కారు ప్రమాదవశాత్తు పైనుంచి పది ఫీట్లకు పైగా ఉన్న గుంతలో వెల్లకిలో పడింది. కారు కిందపడడంతోనే పై టాప్ ఒత్తుకపోవడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి ప్రభుత్వ అంబులెన్స్‌లో తరలించారు. విషయం తెలిసిన మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలివచ్చారు. గాయపడిన ముగ్గురికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం మెదక్ జిల్లా కేంద్రం ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు.

## మెట్రో రెండో దశకు అనుమతించండి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి–అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷–లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷–లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా..?

(మొదటి పేజీ తరువాయి)

పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత– చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతు లేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. సీఎంలాగా నేను విజ్ఞతను పోగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింగ్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## పర్యాటక ప్రాంతంగా చర్లపల్లి చెరువు అభివృద్ధి

- చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** చర్లపల్లి జైలు పరిధిలో ఉన్న చెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు చర్లపల్లి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. జైళ్లశాఖ అధికారులతోపాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి.. 58 ఎకరాల్లో ఉన్న చర్లపల్లి చెరువు ఆధునికీకరణపై చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న ఇన్ లెట్, ఔట్ లెట్‌లు పరిశీలించి.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటంతో జీవవైవిధ్యానికి అవకాశం లభిస్తుందని రంగనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చర్లపల్లి చెరువును పర్యాటకంగా, విహార కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కట్టను మరింత బలోపేతం చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. చెరువు అభివృద్ధికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి రంగనాథ్ సూచించారు. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట గొలుసుకట్టు చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. ఈ చెరువుకు మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా కూడా ఉంది. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుంది. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే స్థానికులే కాకుండా విహార కేంద్రంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. చర్లపల్లి పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు సౌమ్యమిశ్రా తెలిపారు.

## జిల్లా ఎస్పీ ముందు 12 మావోల లొంగుబాటు

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,జూన్19:** జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధిసంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి మొత్తం 294 మంది దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు3, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియం మెంబర్లు 107, పీఆర్సీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్ 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రా ల సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమాచారం తెలిసిన్లైతే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో కానీ లేదా జిల్లా ఉన్నతాధికారులకు కానీ తెలియజేయాలని, ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని, 12 ఆయుధాలను కూడా జప్తు చేశారన్నారు. లొంగిపోయిన వారిలో మడకం రమ అలియాస్ మడా అలియాస్ రఘు, మడకం భీమ అలియాస్ శ్రీకాంత్, పున్నం కవిత, ఓయం లక్క అలియాస్ దినేష్, తాటి భీమ, పొడియం దేవి అలియాస్ చిలుక, ముచాకి మాసా అలియాస్ సుధీర్, సోడి హుంగి, కోడి దేవ, మడకం కోసా, మడవి పాండు, సోడి ఊర ఉన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

- ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్19:** అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు , బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**• వేడుకలో పాల్గొన్న నాయకులు**



**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 19:** దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏఎంసి వైస్ చైర్మన్ ,దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న PACS చైర్మన్ సంపెట రాము గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కొమ్మువాసు,జిల్లా నాయకులు లింగారెడ్డి, కొమ్మినేని రవీందర్,కొత్త కొమురెల్లి,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,SK జానీపాష, వెలిశాల శంకర్,దుండి వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ గౌడ్, నెల్లూరు రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, గుండగాని సైదులు గౌడ్, మల్లంశీను,దైద వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీలు చెరుకుపల్లి వంశీ,బానోత్ మహేష్,కారు పోతుల జంపన్న, కారు పోతుల అనిల్,మంగి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

**• ముఖ్య అతిథిగా పాల్గొన్న గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు ఆయన ఉత్తర్వులను పంపిణీ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరియు అడిషనల్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మదర్ డైరీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రమంతా ఉచితంగా తిరిగేలా మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి అవకాశం కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వం. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. గతంలో ఆలేరు ఎమ్మెల్యేగా పని చేసిన గొంగిడి సునీత తపాసుపల్లి నీళ్లు సిద్దిపేటకు హరీష్ రావు తీసుకపోతుంటే హారతి పట్టినరు.

# రాహుల్ గాంధీ జన్మదినం పాఠశాలలో పెన్నులు ,నోట్ పుస్తకాల పంపిణీ

**• ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కంకర బోర్డు కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్ పాల్గొని.విద్యార్థులకు,పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" మురళి నాయక్ మాట్లాడుతూ.మన దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశం కోసం దేశ ప్రజల కోసం పాటు పడుతున్న వారు అంటే ఆది కేవలం గాంధీ కుటుంబమే.. ఆ గాంధీ కుటుంబానికి చెందిన మన ప్రియతమా నేత కాబోయే బావి భారత ప్రధాని మన రాహుల్ గాంధీ జన్మదినం గురువారం జన్మదినం జరుపుకోవడం మనకు చాలా సంతోషంగా ఉందన్నారు.భారత్ జోడో యాత్రతో దేశాన్ని సంఘటితం చేసిన ప్రజా నాయకుడు.కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్ అగ్రనాయకుడు.లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు ఉంటూ ఎన్నో ఇబ్బందులు పెట్టిన దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పని చేస్తూ అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, యూత్ జిల్లా నాయకులు, అసెంబ్లీ యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.







# నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి

**• దీపికా మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం**

**• ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా డానియల్, జిమ్మి, మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ, నరేందర్, దినేష్ సాగర్, శ్రీకాంత్ గౌడ్, సుధీర్, మధు, జిజో జాన్సన్, అజయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలి

**• సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహాంగీర్**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16 గ్రంథాలయాలు ఉన్నాయి. ఈ గ్రంథాలయాల్లో 23 పోస్టులకుగాను కేవలం ఐదు పోస్టులు భర్తీ కాగా 18 స్థానాలు ఖాళీగా ఉన్నాయని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రంథాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది అని చాలాచోట్ల గ్రంథాలయాలను అవుట్సోర్సింగ్ వారు నిర్వహిస్తున్నారు అని గ్రేడ్ 3 లైబ్రేరియన్ పోస్టులు 14 గాను 11 ఖాళీలు ఉన్నాయని వారు అన్నారు. ఈ స్థితిలో గ్రంథాలయాలను మెరుగుపరచడం సాధ్యం కాదని గత టీఆర్ఎస్ పరిపాలనలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా ఇదే దుస్థితి కొనసాగుతుందని దీనికి ప్రధాన కారణం సకాలంలో నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వివరించడమే అని వారు అన్నారు. చాలామంది నిరుద్యోగులు గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు కానీ సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న స్థితి ఉన్నది. జిల్లా కేంద్రం గ్రంథాలయంలో సౌకర్యవంతమైన కుర్చీలు లేక పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని అందుబాటులో ఉంచాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను అధునాతనమైన పద్ధతిలో తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. గ్రంథాలయాల్లో ఉన్న సమస్యలపై సిపిఎం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి వినతులు అందజేస్తామని వారు తెలిపారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, మద్దెపురం రాజు, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, వడ్డేబోయిన వెంకటేష్, లావుడియా రాజు, ప్రకాష్, ఓవల్దాస్ అంజయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగానే దిక్సూచి

**• ఒత్తిడిని జయించడానికి యోగానే మార్గం**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో ఉదయం 6 గంటలకు జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేయలి. ఆధునిక ప్రపంచంలో మనిషి క్షణం తీరిక లేకుండా జీవన పోరాటంలో పరుగులు పెడుతున్న క్రమంలో మానసికంగా, శేరీరకంగా ఎంతో అలసటకు గురై అనేక రకాల అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న నేపథ్యంలో యోగా ను క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో భాగం చేసుకోవడంతో శరీరక దృఢత్వం, మానసిక ఒత్తిడి తగ్గింపు, మెరుగైన ఏకగ్రత, నిద్ర, శక్తి స్థాయిలు,మానసిక ప్రశాంతత వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవం జరుపుతూ బహుళ ప్రచారం చేయు క్రమంలో మన మహబూబాద్ పట్టణంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం జరుపు కుంటున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రజాకవి, వాగ్గేయకారుడు, ప్రకృతి ప్రేమికుడు మానుకోట ముద్దుబిడ్డ లి జయరాజులి ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాల బిందెల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుల శంబయ్య, కోశాధికారి తండ సదానందం, బొడ్డుపల్లి ఉపేంద్రం, తీగల రాజేందర్ తదితరులు పాల్గొంటారు.






# రాజేశ్వరమ్మ పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించిన పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 19:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామ వాస్తవ్యులు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి మాతృమూర్తి కసిరెడ్డి రాజేశ్వరమ్మ అకాల మరణం చెందడంతో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సింహులపేట, దంతాలపల్లి ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్, దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మండల నాయకులు దుండి వెంకటేశ్వర్లు,అనపర్తి వీరన్న, పాల్గొని నివాళులు అర్పించారు

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో హిందీ, ఇంగ్లీషు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి

**- ప్రత్యేక అధికారి స్వర్ణలత**

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 19:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో హిందీ, ఇంగ్లీషు అధ్యాపకుల పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని .అతిథి అధ్యాపకులను నియామకాలు చేయమని అధికార ప్రకటన వెలువడింది. ఆసక్తి గల అభ్యర్థులు బి.ఎడ్ పూర్తి చేసి టెట్ క్వాలిఫై అయి ఉన్న వారు కేజీబీవీ దంతాలపల్లి స్కూల్ లో దరఖాస్తు చేసుకోవచ్చు వచ్చిన ధరఖాస్తులలో మెరిట్ లో ఉన్న వారిని ఎంపిక చేయటం జరుగుతుందని ప్రత్యేక అధికారి స్వర్ణలత తెలపటం జరిగింది.

# ఆకుల అగవ్వకు మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల వాసాలమర్రి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దోస్తు ఆకుల అగవ్వకు మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఇదే కార్యక్రమంలో ఆకుల ఆగవ్వకు మాట ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయలు నగదు అందచేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , కుంభం అనిల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, టిపిసిసి కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా మండల, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఇటీవల ఎన్నికైన డాక్టర్ అద్దంకి దయాకర్ ని వారి నివాసంలో బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంద కృష్ణ మాదిగ. పద్మశ్రీ పురస్కారం పొందిన మందకృష్ణ మాదిగకి శాలువా కప్పి , పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ దంపతులు. ఈ కార్యక్రమం లో మాజీ ఐఏఎస్, అంబేద్కర్ వాది జేబీ రాజు పాల్గొన్నారు

# రైతుభరోసా డబ్బులు జమ కావాలంటే..



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** రైతుభరోసా డబ్బులు పొందని వారు జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందుకోసం ఏఈవో నుంచి ఫామ్ తీసుకుని వివరాలు నమోదు చేయాలి. rythubharosa.telangana.gov.in/ కూడా ఫామ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. దానికి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ సేవింగ్స్ ఖాతా జిరాక్స్ కాపీలను అటాచ్ చేసి ఏఈవోకు అందజేయాలి. అర్హులైతే దాన్ని జిల్లా స్థాయి అధికారులకు పంపుతారు.



## మృతురాలు కానుగొంటి అండమ్మ కుటుంబ సభ్యులకు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ 5 వేల ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో కానుగొంటి అండమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబానికి కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

## పల్లెర్ల పాలసంఘం చైర్పర్సన్‌గా సోలిపురం మంజుల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల పాలసంఘం ఎన్నికలలో నూతన అధ్యక్షురాలిగా సోలిపురం మంజుల భర్త రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన డైరెక్టర్లుగా ఏనుగు మంజుల,సోలిపురం మంజులలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో డైరెక్టర్లు పెసరికాయల జయమ్మ, సోలిపురం సువర్ణ,అంబోజు ఆండాలు, నాయిని పుష్ప, వంటిపేంటి లక్ష్మమ్మ,నాయిని రమ,బొల్లెపల్లి మహేశ్వరి, వస్తూపుల మరియమ్మ మరియు వేతన కార్యదర్శి పాలగాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో యోగా తరగతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని వివేకానంద యోగా కేంద్రం ఆధ్వర్యంలోబుధవారం రోజున యోగా తరగతులు ప్రారంభమైనవి. "లోకాః సమస్తా సుఖినోభవంతు" సమాజంలోని అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి" అనే నినాదంతో 83 మంది అభ్యాసకులు ఇందులో పాల్గొంటున్నారని యోగా నిర్వాహకులు బండిరాజుల శంకర్ తెలిపారు. అవగాహన కోసం ఇంకా ఎవరైనా చేరదలచుకొన్నవారుంటే రేపైనా ఉదయం 6.00 వచ్చి చేరవచ్చునని శంకర్ అన్నారు.21.06.2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ముగింపు కార్యక్రమంతో తరగతులు సమాప్తమవుతాయని, ఆ రోజు అధిక సంఖ్యలో యోగా ప్రియులు పాల్గొనాలని శంకర్ కోరినారు.

## రాహుల్ గాంధీ జన్మదినం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద లోకసభ ప్రతిపక్ష నాయకులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు భారతదేశానికి కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసినా కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, బాణాసంచా పేల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా భువనగిరి ఏరియా హాస్పిటల్ లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, భువనగిరి పట్టణ కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాయ్ బరేలి పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ 55 వ,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,కుసుమ చెన్నకేశవులు కేవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్,ఈదునూరి సాయి కృష్ణ,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, ప్రభాకర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి,వజ్రాల వెంకట్ రెడ్డి, రామరపు రాము సంగనీ వెంకన్న,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండసోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారులకు నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ప్రభుత్వ అధికారులు, జిల్లా కాంగ్రెసు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

- 9% రిజర్వేషన్లు ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలు రాణించాలి
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. తుర్కపల్లి మండలం తుర్కపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9% రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు.కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా ఉన్నారని అన్నారు.కావున ఎమ్మార్పియస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు . అందులో భాగంగా జూలై 7 న ఎమ్మార్పియస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు.జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పియస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు మండల కో ఇంచార్జీ పల్లెపాటి చంద్రహాస్ మాదిగ,జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ,గడ్డమీది యాదగిరి మాదిగ,కోట ఉప్పలయ్య మాదిగ,సోన్నాయిల రఘు మాదిగ, కోట స్వామి దాస్ మాదిగ, కోట జగదీష్ మాదిగ, కొమ్ము ఎల్లేష్ మాదిగ, ఎర్రోళ్ల సుదర్శన్ మాదిగ, జంగా స్వామి మాదిగ,పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ మరియు పుస్తకాల పంపిణీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలురుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణేష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తప్పట్ల వీరన్న కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి

- పాలస్తీనా ఇరాన్లపై చేస్తున్న యుద్ధాన్ని ఆపాలి ప్రపంచ శాంతిని కాపాడాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గురువారం రోజున వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి జనార్ధన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ గాజా పట్టణాన్ని శవాల దిబ్బ లాగా మార్చి ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వేలాది మంది మరణానికి దారితీస్తుంది. కేవలం యుద్ధ కాలంలో ఇజ్రాయిల్ చేస్తున్న ఆగడాలు ప్రపంచ ప్రజలంతా వ్యతిరేకిస్తున్న అమెరికా అండతో పెట్రేగి వ్యవహరిస్తున్నది, ఏ దేశమైనా అణ్వాయుధాలు కలిగి ఉండడం ఆ దేశ వినాశనానికి దారితీస్తుంది తప్ప మరొకటి కాదని వారు అన్నారు. అమెరికా ఏకపక్ష హెచ్చరికలు చేయడం తగదని అందుకు వేలాదిమంది ప్రజలు బలవుతున్న ఐక్యరాజ్యసమితి చేష్టలుడికి వ్యవహరిస్తున్నది. అలాగే దశాబ్దాలుగా పాలస్తీనా లిబరేషన్ కోరిన పాలస్తీనా విదేశాంగ విధానం బిజెపి పాలనలో ఇజ్రాయిల్ ను సమర్థిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తుంది. యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పే విధంగా భారత వైఖరి ఉండాలని వామపక్ష నాయకులు కోరారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, కళ్లెపు అడివయ్యా, ఎం సోమయ్య, సహదేవ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ,బోలగాని జయరాములు, మదేపురం రాజు, గడ్డం వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, పుట్ట రమేష్, బద్దం వెంకటరెడ్డి, సత్తయ్య, ఎండి రేష్మ, అన్నంపట్ల కృష్ణ, వడ్డబోయిన వెంకటేష్, కొండమడుగు నాగమణి, ఓవల్దాస్ అంజయ్య, కళ్లెం లక్ష్మీనరసయ్య, ఐతరాజు కిష్టయ్య, కోట శంకర్, నాగపురి యాదగిరి,పాల్గొన్నారు.

## ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున(జూన్ 19 న )భావి భారత ప్రధాని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లోకసభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మ దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్టింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, స్థానిక తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ కట్టెకోల హన్మంతు గౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిత్తార్ల అనిల్ గౌడ్,ఎన్ఎస్యూఐ ప్రెసిడెంట్ యాస సుభాష్ రెడ్డి, నాయకులు తండ శ్రీశైలం గౌడ్, భాషబోయిన పాపయ్య యాదవ్ ,ఎద్దు వెంకన్న, ఎలాగందుల శ్రీనివాస్, కొండపల్లి ముత్యాలు, కోరే మల్లేష్, పాశం అనంతరెడ్డి, యాస సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీలలో, స్లం ప్రాంతాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

- ఏర్పాటు చేసిన స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం 23వ వార్డులో ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కుక్కదువు సోమయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని బస్తి ప్రజలకు డాక్టర్లు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను టెస్టులను మరియు మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ మరి ముఖ్యంగా పేద ప్రజలు అనారోగ్యాల గురైతే ప్రైవేట్ ఆసుపత్రిలలోకి వెళ్లి వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక రకాల నూతన మౌలిక వసతులు కల్పిస్తూ టెస్టులు గాని ఎక్స్రేలు గాని సిటీ స్కానింగ్ గాని డయాలసిస్ గాని అందుబాటులో డాక్టర్లను ఉంచి మంచి వైద్యం అందించడంతోపాటు మాత్రలను కూడా అందించడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారు పేద ప్రజల కోసం ప్రత్యేకంగా బస్తీలలో, స్లం ఏరియాలలో పేద రోగులకు వయోవృద్ధులకు మంచి వైద్యం అందించాలని స్థానిక నాయకుల సహకారంతో బస్తీలలోనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఇక్కడనే బిపి, షుగర్, టిబి టెస్టులు చేయడం మరి ముఖ్యంగా మంచి డాక్టర్లతో వైద్యం అందించడం వెంటనే మాత్రలు అందించడం హార్శనీయమని అన్నారు. ఈమెడికల్ క్యాంపును ఏర్పాటు చేసిన స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ కి మరి ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ పట్టణంలో మరిన్ని కాలనీలలో స్లమ్ ఏరియాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మీకు కావాల్సిన మౌలిక వసతులు మేం కల్పిస్తామని అన్నారు.



# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- మంచి పరిసరాల ముఖ్య అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశానుసారం రామన్నపేట ఎంఎల్ఎస్సీ ఆధ్వర్యంలో వలిగొండ మండలం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో అందరూ బడిలో పిల్లలను చేర్పించాలని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలనీ బడి ఈడు పిల్లలు బడిలోనే చేర్పించాలని బాల్యవివాహాలను నిర్మూలించాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా అడ్మిషన్ పొందాలని 2023 సంవత్సరంలో మూత పడ్డ పాఠశాలను 2024 నుంచి పరిసరాల ముఖ్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం ప్రారంభించారు. అప్పుడు 6 గురు విద్యార్థులను జూన్ 12 పాఠశాలలు మరో 14 మంది విద్యార్థులును బడి బాట కార్యక్రమం బడిలో చేర్పించాము అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇద్దర్నీ టిచర్లకు ఒక్క టీచర్ ఉన్నారు. పిల్లలకు 100, 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి ముత్యాలు, టీచర్ ఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఇంటర్వ్యూలు

- 16 మంది విద్యార్థులు ఎంపిక
- విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో చివరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు గురువారం రోజున ఎంఎస్ఎన్ లాబరేటరీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. నిర్వహించిన నియామకాలలో 16 మంది విద్యార్థులు ఎంపికైనారు. వారిని కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్,నాగరాజు, మరియు ఎం ఎస్ ఎన్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో జూన్ 25న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మండల13వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన ఉండి పేదల సమస్యల కోసం పోరాటం చేస్తుందన్నారు. మండల పరిధిలోని బునాదికాలను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని,మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని,30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 24 గంటలు సేవలు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని, రాయిపల్లి, మొరిపిరాల, కొరటికల్, రహీంఖాన్ పేట్ పోతిరెడ్డిపల్లి ,కూరెళ్ళ బిక్కేరు వాగులపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జెల్ది రాములు,జక్కా దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నర్సయ్య, సిపిఐ మండల నాయకులు సుల్తాన్ పురుషోత్తం, అంబోజు రాములు, జెల్ది వజ్రమ్మ,మజ్జిగ నరసయ్య, బుర్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘ నూతన కమీటి సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం లోని స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యలయంలో వివిధ గ్రామ సంఘాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పదాధికారులకు 2 రోజుల శిక్షణ కార్యక్రమం సీనియర్ సీఆర్పీ ల ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశానుసరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సంఘాలలో గ్రామ సంఘం ఓబీలు నిర్వర్తించాల్సిన విధులపై గ్రామ సంఘాలు, చిన్న సంఘాలు ఏ విధంగా సమావేశాలు నిర్వహించుకోవాలి, ఏ విధంగా ఆర్థిక సుస్తిరత సాధించాలి అనే అంశాలపై శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల ఏపియం కొడపర్తి పక్కీరయ్య,ఎస్వీఈపీ ఏపీఎం చల్ల ఆనంద్, సీసీ లు భాస్కర్, వెంకటేశ్వర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి జ్ఞానేశ్వర్, కార్యదర్శి గండు మాధవి, కోశాధికారి దుంప కవిత, మండల సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ చంద్రస్వామి,ఏసీ మానస, గ్రామ సంఘాల ఓబీలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షునిగా మామిడాల వెంకన్న
- టౌన్ అధ్యక్షునిగా మూడు విజయ్ కుమార్



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 19:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ తెలుగుదేశం పార్టీ మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నికకు రాష్ట్ర పరిశీలకులు సూతారపు వెంకటనారాయణ మరియు ముఖ్యఅతిథిగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి దరావతు వెంకటేష్ నాయక్ వచ్చి పాల్గొనడం జరిగింది వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పటుకోవడం జరిగింది ఈ కమిటీలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షులుగా మామిడాల వెంకన్న ఉపాధ్యక్షులుగా కందాల శ్రీనివాసగౌడ్ ప్రధాన కార్యదర్శిగా గండి సత్యనారాయణ గౌడ్, కార్యదర్శులు పెద్దపులి లింగయ్య నా రెడ్డి దామోదర్ రెడ్డి పొన్నం శ్రీకాంత్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా బర్మావత్ బాలాజీ ఉబ్బనపల్లి కొండయ్య నేతకాని దశరథ సాయిలు పాల్గొన్నారు టౌన్ అధ్యక్షుడిగా మూడు విజయకుమార్ ఉపాధ్యక్షులు గడ్డం నరేష్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం వినోద కార్యవర్గ సభ్యులుగా గుండగని ఉపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీ డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేయడానికి మా వంతు మేమంతా కృషి చేస్తాం అన్నారు

# మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

- వీలీడ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అంబేద్కర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** గ్రామస్థాయి నుండి మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అంబేద్కర్ అన్నారు. బోస్కో సేవా కేంద్ర మరియు యాత్ర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం రైతువేదికలో జెండర్ సమానత్వం - మహిళా నాయకత్వం - సాధికారతపై మహిళా నాయకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాహిళలు విద్యా, ఉద్యోగ రాజకీయ మరియు ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకుగాను ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళల నాయకత్వాన్ని అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛనిచ్చి బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం, వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా మహిళా సాధికారత కోసం శిక్షణలు అవగాహన సమావేశాలు యాత్ర సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండో విడత శిక్షణ వచ్చే నెలలో నిర్వహిస్తామని, మహిళలతో పాటుగా యువత, మరియు పురుషులకు కూడా వివిధ చట్టాలు, పథకాలపై శిక్షణలు నిర్వహిస్తామని తెలిపారు. యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా వివిధ గ్రామాల నుండి మహిళలు పాల్గొన్నారు.

# పేదవారి కష్టాలు తొలగేది ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యంలోనే...

- నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం /నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ బీసీ కాలనీలో మెరుగు స్వరూప ఐలయ్య , ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తున్నది, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి, సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దశలో ముందుకు పోతున్నదని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఈవో సదానందం , కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చేన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, తాళ్లపల్లి భాస్కర్, ఎండి అబ్దుల్ రెహమాన్, రాసమల్ల ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం /కాజీపేట:** కాజీపేట మండలం కడిపికొండ లో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి, మరియు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్ ఆధ్వర్యంలో కడిపికొండ లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి పిల్లలకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి రమేష్, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం రమేష్ కుమార్, అబ్దుల్ సమ్మద్, నర్మెట్ట వేణుగోపాల్ గౌడ్, బత్తిని విజ్జగిరి గౌడ్, బుర్ర మధు, దామెరుప్పుల కోటేశ్వర్, హరిచందర్, నాయిని యాదగిరి, డాక్టర్ శ్రీనివాస్, తాజ్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సన్మానించిన జనగాం ఉపేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి గురువారం రోజున ముఖ్య అతిథిగా హాజరైన గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శాలువాతో సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి.

# కూలి పనిచేస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి



**మరిపెడ జూన్ 19(తొలి అక్షరం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల శివారు మూలమరితండ తండ గ్రామపంచాయతీ,అమీర్య తండా వాస్తవ్యులు వాంకుడుత్ అమీర్య (35)తండ్రి పేరు భీముడు,ఖమ్మంలో కూలి పనికి వెళ్లినప్పుడు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారని బంధువులు తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మిగతా సమాచారం తెలియాల్సి ఉంది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/కాజీపేట:** కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని కుమ్మరగూడెం గ్రామంలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకల సందర్భంగా యూత్ అధ్యక్షుడు దామెరుప్పుల హరిచందర్ ఆధ్వర్యంలో గ్రామంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్,45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం, కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ చిలుకూరి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చు సాంబయ్య, ఆరూరి ప్రభాకర్, బత్తిని బాబు గౌడ్, దడబోయిన రాజు, రాజిరెడ్డి, వేణు స్వామి, పైడిపాల దినేష్, శివమణి,సతీష్ ,మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌ని రెవెన్యూ డివిజన్ చేయాలి

**- తెలంగాణ ఉద్యమకారులు దామరోజు వీరాచారి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం గురువారం రోజున తెలంగాణ ఉద్యమకారులు దామరోజు వీరాచారి పత్రికల వారితో మాట్లాడుతూ మోత్కూర్ ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ అయితే చుట్టూ ఉన్న మండలాలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అనువుగా ఉంటుంది అని అన్నారు. అఖిలపక్షం నాయకులు ఈగోలు ప్రక్కన పెట్టి ప్రతిష్టాత్మకంగా తీసుకుని అందరం కలిసి ప్రయత్నం చేసి రెవెన్యూ డివిజన్ సాధించుకుందామని అన్నారు. ప్రజల సౌలభ్యం కోసం మోత్కూర్ ని రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






# మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - భారీ రమేష్ యాదవ్

**తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్ 19:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భారీ రమేష్, మండల కార్యదర్శిగా మంచాల శ్రీశైలం, మండల ఉపాధ్యక్షుడిగా బాల్లే ఐలయ్య, జక్కుల శ్రీను, సహాయ కార్యదర్శిగా రాములు, కోశాధికారి లింగమల్లు, గౌరవ అధ్యక్షులుగా గాడుదుల సోమలింగం, రేఖ నరసయ్య, సలహాదారుడుగా చందు మల్లయ్య, మేకల వెంకన్న, రేఖ ఐలయ్య, కమిటీ సభ్యులు జక్కుల యాక సాయిలు, సూరబోయిన సతీష్, లింగయ్య, మంచాల కొమురయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మహబూబాద్ జిల్లా 3వ మహాసభలను సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పయ్యావుల మల్లయ్య కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22 ఆదివారం మహబూబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మూడవ మహాసభలను గొర్ల కాపర్లు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఎంబిబిఎస్ పూర్తిచేసుకున షాద్ నగర్ వాసి నత్తి దీపికకు సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం రాసుమల్లగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన నత్తి శివ రాములు గారి కుమార్తె నత్తి దీపిక కిరికిస్తాన్ దేశంలో ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని ఇటీవలే సొంత ఊరు రసమల్ల గూడెం గ్రామానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నత్తి దీపిక గారికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులైన మెరుగు రవీందర్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ నత్తి దీపిక గారికి పూలు శాలువా తో భారీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నత్తి శివ రాములు, ధనుగుల శీను, ఫిరంగి నవీన్, ధనుగుల నరేందర్, గజ్జి వెంకటేష్,ఫిరంగి యాదయ్య, దనుగుల శ్రీశైలం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ పెళ్లిరోజు వేడుకలు

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ ,మరియు బాలాపూర్ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మూర్తి,చేవెళ్ల ఆర్యవైశ్య నాయకులు మధుసూదన్ ,కుంచం నవీన్, తాడిశెట్టి విజయ్, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నీల రవీందర్, ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు హనుమారి మురళి, గజవాడ యశ్వంత్ రాజ్, బండారు శంకర్, ఉప్పల వెంకటేశం, గడ్డం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ క్రీడా పాఠశాలల ఎంపికలను ప్రారంభించిన ఎంఈఓ కాలేరు యాదగిరి



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 19:** తెలంగాణ ప్రభుత్వం క్రీడా పాఠశాలల ఎంపికలను(హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్) గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ నందు మండల ఎంఈఓ కాలేరు యాదగిరి గారు క్రీడ ఎంపికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించే ఫిజికల్ పరీక్షలు తొమ్మిది విభాగంలో నిర్వహిస్తారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, ఇందులో పాల్గొని ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 24వ తేదీన జిల్లాలో జరిగే ఎంపిక పోటీలకు హాజరు కావాల్సిందిగా సూచించారు. కాగా మండలం నుండి సుమారుగా 26 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్.కొమ్మురాజేందర్, కొప్పుల శంకర్, దామల్ల విజయ చందర్, పద్మ, మధు, పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు సమగ్ర కృషి చేయాలి




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** గురువారం మహబూబాబాద్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన "వరల్డ్ సికిల్ సెల్ డే" ధర్తి, ఆబా, జన్ బాగీదరి " అభియాన్ క్యాంపియన్ కు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సికిల్ సెల్ అనీమియాను నిర్మూలి ంచేందుకు సమిష్టిగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, మహబూబాబాద్ జిల్లాలో జూలై 3 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ వ్యాధి ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని,సుమారు 2.5 లక్షల మంది పిల్లలు మరియు వారి కుటుంబాలను రక్షించడం లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా 17 హై ఫోకస్ రాష్ట్రాలలో 278 జిల్లాల్లో ఈ పథకం అమలవుతుందని, మహబూబాబాద్ జిల్లాలో, 232000 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయడం జరిగిందనిపేర్కొన్నారు.సికిల్ సెల్ అనీమియా ఒక జన్యు సంబంధ రక్త వ్యాధి అని, ఎర్ర రక్తకణాలు సాధారణంగా గుండ్రటి ఆకారంలో ఉండగా, ఈ వ్యాధిగ్రస్తులలో ఇవి కొడవలి (సికిల్) ఆకారంలోకి మారుతాయని, దీని వల్ల రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి రక్తహీనతతోపాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలుగుతాయని వివరించారు.ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనులందరూ కూడా సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేసుకోవడానికి, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని కోరడం జరిగింది.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఆరు నెలల వయసులోనే కనిపించడం ప్రారంభమవుతాయని, రక్తహీనత, జాండీస్, కీళ్ల నొప్పులు, శరీర వాపులు, తరచుగా ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు.వీటిని నివారించేందుకు ఎక్కువ నీరు త్రాగడం, పోషకాహారం తీసుకోవడం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడటం అవసరం అని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారి మౌనిక, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు,సూపర్వైజర్ కే.ఎల్.ఎన్. స్వామి,లోక్య, పుష్పలీల,మౌనిక, కిరణ్మయి,హెచ్.ఈ.ఓ శ్రీనివాస్,ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

- కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలంగాణ ఉద్యమకారులు




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** 1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట,2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహానుభావులు ప్రాతినిధ్యం వహించారు.రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు.ఇదే నియోజకవర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అందుకు అనుగుణంగా రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నది.

# సీఎం రిలీఫ్ ఫండ్, ఇందిరమ్మ గృహాల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

- పంపిణీ కార్యక్రమంలో చిన్నకొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు






**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధి లోని చిన్న కోర్పుల్ గ్రామంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణాల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా జంపాల విమల -వెంకన్న ల కు సీఎం రిలీఫ్ ఫండ్ 26 వేల, చెక్కును చిన్నకొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమౌళి గౌడ్ సొసైటీ మాజీ డైరెక్టర్, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆత్మకూరి ఎర్ర సారంగపాణి, బొడ్డుపల్లి యాకయ్య,కొయ్యడ ఐలయ్య, పులి శ్రీనివాస్,జంపాల వెంకన్న,గజ్జెల సంపత్,చిరబోయిన సుధాకర్, కొయ్యడ రాజు, కాసాని అశోక్, అన్నబోయిన రాజు, కొయ్యడ సంధ్య- శ్రీనివాస్, తొగరు రాజు,లింగాల మల్లేష్,లు అందేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట తప్పిన కే సీ ఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం పేదల విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం పేద ప్రజలకు కష్టాలు లేకుండా కేవలం ప్రజా పరిపాలన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వివరించడం జరిగింది.

# బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది

- జిల్లాలో 3616 మంది విద్యార్థుల చేరిక..
- విద్య బాటలో ప్రతి ఒక్కరినీ నడిపించాలన్నదే లక్ష్యం..




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** మహబూబాబాద్ జిల్లాలో బడిబాట కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోంది.నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3616 మంది విద్యార్థులు కొత్తగా పాఠశాలల్లో చేరారు. ఇది జిల్లా స్థాయిలో విద్యాభివృద్ధికి సంకేతంగా భావించవచ్చు.జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కాన్ఫరెన్స్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి ఎంఈఓలు, సంబంధిత ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలలపై విశ్లేషణ చేసి, నూతన పరిష్కార మార్గాలను సూచించారు.డీఈఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది బడిబాటను కొత్త ఆవిష్కరణలతో నిర్వహిస్తున్నాం. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం డిపిఆర్ఓ వారిచే జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞలు, మీడియా ద్వారా ఫేస్బుక్, వాట్సప్ మరియు ఇంటింటా మొబైల్ మైక్ ప్రచారం, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల సమావేశాలు వంటి నూతన ఆవిష్కరణలు తీసుకుని, చైతన్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. బడి పండగ అనే నూతన కార్యక్రమాల ద్వారా జిల్లాలో నేటి వరకు 3616 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా జీరో ఎన్రోల్మె ంట్ స్కూల్స్ పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ 'శూన్య పర్యావరణం నుంచి సంపూర్ణ పాఠశాల వాతావరణం'వైపు అడుగులు వేస్తున్నాం," అని తల్లిదండ్రులకు నమ్మకం కల్పించి మన పాఠశాల నమోదు చేయాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.జిల్లా లో మూతబడిన స్కూల్స్ తిరిగి ప్రారంభించుటకు ఉపాధ్యాయులకు మార్గనిర్దేశనం,మోటివేషన్ కల్పించారు. ఈ సందర్భంగా కొత్త గా ఏర్పాటు అయిన మండలాలలో స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ గురించి చర్చి ంచినారు. జిల్లా విద్యాశాఖ సమర్థవంతమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నది. ప్రతి పాఠ శాలా ప్రాంగణం విద్యార్థులతో కళకళలాడేలా చేయడం మా సంకల్పమని అధికారులు తెలియజేశారు.

# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్

- (ప్రిలిమ్స్-కమ్ మెయిన్స్) పరీక్ష-2026 ఉచిత శిక్షణ..

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్- మెయిన్స్ ) పరీక్ష-2026 కోసం శిక్షణా తరగతులు 25.07.2025 నుండి 30.04.2026 వరకు బి.సి. స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, హైదరాబాద్-500059 లో నిర్వహించబడుతుందని, ఇందులో 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణ్ కోరారు.వీరిలో 100 మంది ప్రతిభావంతులైన విద్యర్థులను తేది 12.07.2025న నిర్వహించే అన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రీలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.వీరు సంబంధిత పత్రాలతో నేరుగా టి.జి.బీ.సి.ఇ.ఎస్.డి.టి.సి. (టిజి బిసి స్టడీ సర్కిల్) రోడ్ నంబర్ 8, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059లో తేది 16.06.2025 నుంచి 08.07.2025 లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేస్తారని, ప్రవేశం పోందిన అభ్యర్థులకు వసతి ఏర్పాటు మరియు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000/- స్టైఫండ్ మరియు రూ.5000/- బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుందన్నారు. గ్రంధాలయ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు.100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి 16.06.2025 నుంచి 08.07.2025 వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తులు www.tgbcstudycircle. cgg. gov.in ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ క్రింది ఫోన్ నెంబర్లు ద్వారా (హైదరాబాద్) 040-29303130, 040-24071178, సెల్. 7780359322 మరియు హనుమకొండ 0870-2571192, ద్వారా సంప్రదించాలని అన్నారు.



# మంకాల కనకరత్నం మరణం అంబేద్కర్ యువజన సంఘానికి తీరని లోటు

- కనక రత్నం కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను
- అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి

**తొలిఅక్షరం/నెక్కొండ జూన్ 19:** వరంగల్ జిల్లా నెక్కోండ మండల చంద్రుగొండ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక ఆర్గనైజింగ్ గేమ్స్ సెక్రెటరీ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, అంబేద్కర్ విగ్రహ దాతలో ప్రముఖుడు అయినటువంటి మాంకాల కనకరత్నం కు స్థానిక అంబేద్కర్ భవనంలో సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై కీర్తిశేషులు కనకరత్నం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, అనంతరం జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ కనక రత్నం మరణం అంబేద్కర్ యువజన సంఘానికి తీరని లోటని, కనక రత్నం జనవరి 26,1992 సంఘ ప్రారంభం నుండి నేటి వరకు సంఘంలో సభ్యత్వం తీసుకొంటూ, తన వంతుగా సంఘ సామాజిక కార్యక్రమాలలో ఆర్థిక సహకారంతో ప్రోత్సహించేవాడు, వృత్తిరీత్యా సి ఎస్ ఐ కరీంనగర్ డయాసిస్ లో రెవరెండ్ పాస్టర్ గా చేరి తన వృత్తి ధర్మ%శీ%తో ఉన్నత స్థాయికి ఎదిగాడని, పాస్టర్ వృత్తిలో తనదైన శైలిలో అనేక హొదాలను అధిరోహిస్తూ, అంబేద్కర్ ఆలోచన విధానాలకు గౌరవం ఇస్తూ ఉండేవాడని, భారత రాజ్యాంగం పట్ల అపారమైన గౌరవం చట్టంపై అవగాహన పెంచుకొని అంబేద్కర్ యువజన సంఘాన్ని ప్రోత్సహిస్తూ ఉండేవాడని, తను ఎంత బిజీగా ఉన్నా సంఘ భాగోగులు,సంఘ ప్రతిష్టత, సంఘ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వాడని, యువజన సంఘం ఐక్యత కోల్పోకూడదని,సామాజిక చైతన్య దిశగా ప్రయాణించాలని గ్రామాభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలమని భావించేవాడని, సంఘానికి తగు సూచనలు,సలహాలు ఇస్తుండేవాడని, ప్రతి యువకుడు చట్టానికి లోబడి ఉండాలని, రాజ్యాంగ కల్పించిన హక్కులు తెలుసుకొని లబ్ధి పొందాలనే వాడని, తన మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని, యువజన సంఘం యొక్క సహకారం తన కుటుంబానికి ఎల్లవేళలా ఉంటుందని, సంఘం తరఫున సంఘటితంగా సభ్యులంతా ఘన నివాళి అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది, ఇంకా ఈ కార్యక్రమంలో యువజన సంఘం మాజీ అధ్యక్షులు మాంకాల కర్ణాకర్, వీరస్వామి బాకీ బిక్షపతి, ప్రవీణ్ కుమార్, మాజీ సలహాదారులు మాంకాల చేరాలు, సీనియర్ సభ్యులు మాంకాల ఆనందం, బాబు,కొమ్ముల చిన్నారి, సభ్యులు మాంకాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ ,పాలస్తీనాలపై ఇజ్రాయిల్ మారణ హెరీమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలి

- వామపక్ష పార్టీల డిమాండ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతున్నదని, మారణ హొమాన్ని సృష్టిస్తూ యుద్ధానికి పూనుకున్నదని,ఇప్పుడు ఇరాన్ పై యుద్ధం ప్రకటించి జనావాసాలపై రాకెట్ దాడులతో విధ్వంసం సృష్టిస్తున్నదని వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులు గౌని ఐలయ్య, విజయసారధి, సాదుల శ్రీనివాస్, పాయం చంద్రన్నలు అన్నారు. 10వామపక్ష పార్టీల పిలుపు మేరకు గురువారం మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ లో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్,సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్నలు ప్రసంగిస్తూ ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి లస్తీనాలో ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు మరియు శరణార్థుల ఆశ్రయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ వేలాదిమందిని పొట్టన పెట్టుకుంటున్నదని విమర్శించారు. పాలస్తీనాలో పుట్టిన పసిపిల్లలను కూడా చంపుతామని ఇజ్రాయిల్ మంత్రి ప్రకటించటం ఆదేశం యొక్క అమానవీయ యుద్ధ పిపాసతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా, డివిజన్ నాయకులు అజయ్ సారథి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, ఎండీ ఫాతిమా, లింగ్యా నాయక్,చిరంజీవి, గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, హేమా నాయక్, ముస్తఫా,రషీద్, హలావత్ లింగన్న, గుజ్జు దేవేందర్ నందగిరి వెంకటేశ్వర్లు, ద,, యస్కె బాబు,తుడుం వీరభద్రం, బోనగిరి మధు,బట్టు చైతన్య,కొత్తపల్లి రవి, సామ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వం పై అదనపు భారం పడుతున్నా కూడా సంపన్నులు తినే సన్న బియ్యం పేదలకు ఒకే సారి 3 నెలల బియ్యం అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుందన్నారు. గ్రామాల్లో అర్హులను గుర్తించాలని ఇందిరమ్మ కమిటీలను ఆదేశించిన్నట్లు తెలిపారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను తమ త్యాగాలుగా చెప్పుకుని రాష్ట్రాన్ని 10 ఏళ్లు బి ఆర్ ఎస్ పార్టీ ఏలిందన్నారు. ఎప్పటికి వాళ్ళే రాష్ట్రాన్ని ఏలాలనే ఉద్దేశం తో ఫోన్ ట్యాపింగ్ లు చేసి నాయకుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించారన్నారు. అలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామ్మన్నారు.



# భరత్ సైనికులకు సన్మాన కార్యక్రమం

- మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో సైనికులకు ఘనంగా సన్మానం






**తొలి అక్షరం/నరసింహులపేట జూన్ 19:** పహాల్గామ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా తేది. 07-05-2025 బుధవారం రోజున రాత్రి భారత్ గం. 2-00 లకు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పహాల్గామ్ కు సమీపంలోని పంచాగామ్ లో భారత సైనికుడుగా పనిచేస్తున్న నరసింహుల పేటమండల కేంద్రానికి చెందిన ఊదరి యాకయ్య . కొండేటి దేవేందర్ రెడ్డి. మర్రి సుదర్శన్.విశ్రాంతి కొరకు సెలవు పై వచ్చి నందునమాజీ సర్పంచులు వేముల రజిత రెడ్డి బండ బిక్షం రెడ్డి వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ సిఐ శ్రీనివాస్ సన్మానం చేశారు అనంతరం నరసింహుల పేట మండల రైతులు ప్రజలు సన్మానం నిర్వహించారు అలాగే వివిధ పార్టీ సంఘాల నాయకులుభారత సైనికుడి సన్మాన కార్యక్రమంలో పాల్గొని దేశ భక్తిని చాటు కున్నారు అనంతరం మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి మాట్లాడుతూస్వేచ్ఛావాయువులు పీలుస్తూ బతుకుతున్నామంటే దానికి కారణం సైనికులు. వారు తమ కుటుంబాలను విడిచి రాత్రింబవళ్లు కళ్లలో వత్తులేసుకొని దేశాన్ని కాపాడుతుంటేనే మనం గుండెలపై చేయివేసుకొని కంటినిండా నిద్రపోగలుగుతున్నాం.. ఇలా దేశ సేవలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరుయువకులు పాలుపంచు కుంటున్నారు. ఒకే ఊరిలో నలుగురుచొప్పున ఆర్మీలో చేరి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సాల్వలు తో సత్కరించారు సైనికుల తల్లిదండ్రు లకు కూడా సాలులతో సత్కరించారుఈ కార్యక్రమంలో కొత్త రవీందర్ రెడ్డి. నారాయణరెడ్డి. ఎల్ల గౌడ్ రైతులు మండల ప్రజలు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టియుసిఐ మహాసభలు జయప్రదం చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందించి కష్టపడుతున్న కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం పోరాటం లో ముందున్న మా సంఘం మాత్రమేనని టీ యూ సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ లో జరుగు టీయుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభల ప్రచారాన్ని మహబూబాబాద్ లో మున్సిపాలిటీ కార్మికుల తో చేశారు. కార్మికుల ఉద్దేశించి రవి ప్రసంగిస్తూ సంఘటిత, అసంఘటిత రంగాలలో కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలు కార్మికుల శ్రమ శక్తిని మరింత దోచుకోవడానికి పని గంటల పెంపు కోసం చట్టాలు చేయటం అన్యాయమని అన్నారు. నేడు అమలవుతున్న ఎనిమిది గంటల పని కోసం కార్మిక వర్గం రక్తం చిందించి ప్రాణాలర్పించి ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోళ్లు కార్మికుల మెడలపై వేలాడుతున్న కత్తిలా మారిందని అన్నారు. దేశాత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లన్న తీర్పును నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. నేడు దేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి కార్మిక కుటుంబం ఒక నిలవ గడవడానికి కనీస వేతనం 26,000 ఉండాలని దాని కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటి తరంగాల కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి ప్రతి నెల మొదటి తారీకున వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలు తీసుకొని ఉన్నామని ఆయన తెలిపారు. సుమారు లక్ష మంది కార్మికుల సభ్యత్వం కలిగిన మహాసభలకు 30 జిల్లాల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు హాజరుకానున్నారని రవి తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా టి యు సి ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రేష్ పటేల్, ఉపాధ్యక్షులు అలిక్ చక్రబర్తి హాజరుకానున్నారని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఎండీ యాకుబ్ పాషా, రమేష్, వెంకన్న శ్రీను, సుజాత, లక్ష్మి వెంకటమ్మ పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమం

- పోరాటంలో భాగంగా కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్, వామపక్ష నేతలు బి విజయ సారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య ...
- వామపక్ష కాంగ్రెస్ నాయకులు...

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** బిజెపి, టిఆర్ఎస్ లో విభజన హామీ బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించకపోగా ఈ ప్రాంత ప్రజల పక్షాన ఉపాధి కోసం బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మించాలని వెంటనే ఆందోళన చేస్తే స్పందించి పరిశ్రమ స్థాపించకుండా అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటయిందని ఈ సందర్భంగా ఆ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆనాటి ఉద్యమంలో నాయకుడిగా ఉండి నేడు శాసనసభ్యునిగా ఉన్న డాక్టర్ మురళి నాయక్ ని వామపక్ష నేతలు ముఖ్యమంత్రితో మాట్లాడి కేసులు ఎత్తివేయించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల కోసం బయ్యారు ఉక్కు పరి శ్రమ స్థాపించేందుకు నేను కూడా ఆనాడు మీతో కలిసి బయ్యారం ఉక్కు పరిశ్రమ పోరాట ఉద్యమంలో పాల్గొని నేడు ఎమ్మెల్యేగా బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాడు బిజెపి బీఆర్ఎస్ లే దొందు దొందై బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇంతవరకు ప్రారంభించలే అన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ అడగలే బిజెపి ఇవ్వలే అనే చందంగా రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ద్రాక్షారం చేశాయన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధించుకునేందుకు భవిష్యత్తులో పోరాటం చేస్తామని అన్నారు.కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, ఆకుల రాజు, దసురు నాయక్, పెరుగు కుమార్, శంతన్ రామరాజు, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గుణగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, మాధవి, బానోత్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, పోతరాజు, వీరన్న సిరిపురం వీరన్న, హేమా నాయక్, గుంజే హనుమంతు, మధు, శీను తదితరులు ఉన్నారు.




# దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు జూన్ 25 వరకు పెంపు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో చేరుటకు దోస్త్ రిజిస్ట్రేషన్ గడువును జూన్ 25 వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని దోస్తురిజిస్ట్రేషన్ కి చేసుకొనుటకు గడువును అధికారులు జూన్ 25 వరకు పెంచినట్లు పేర్కొన్నారు. కళాశాలలో బిఎ, బీకాం కంప్యూటర్స్ బిఎస్సి ఎంపీసీ, బి జెడ్ సి తోపాటు డైరీ సైన్స్ లో ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు కళాశాలలో డిజిటల్ క్లాస్ రూములు విశాలమైన లైబ్రరీ, జిమ్, ఎన్ సి సి, విశాలమైన ఆట స్థలం మొదలైన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల హెల్ప్ లైన్ సెంటర్లో ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు వీరికి జూన్ 28న సీట్ల కేటాయింపు ఉంటుందని, జూన్ 30 నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19:** జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 24 తేదీన ఉదయం 7: 30 గంటలకు పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం నందు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని 2025-26 విద్యా సంవత్సరంనకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలకు ఈనెల 24 తేదీన ఉదయం 7 30గంటలకు పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం నందు నిర్వహించబడునని అన్నారు. కావున 18 మండలాలలో ఎంపిక అయిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో జిల్లా సెలక్షన్ కు హాజరు కావలసిందిగా కోరారు. ఇతర వివరాలకు 9440630681 ఫోన్ నెంబర్లో సంప్రదించగలరన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 19:** పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు నాపై ఇంతటి అభిమానాన్ని చూసి సుమారు 1000 మందికి పైగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా నాకు శుభాకాంక్షలు తెలిపినందుకు మీ అందరికీ ఎల్లవే ళలా రుణపడి ఉంటాను రామన్నపేట మండలం నుంచి ఒక తెలంగాణ ఉద్యమకారునిగా మీ అందరి దీవెనల చేత గుర్తింపు పొంది ప్రస్తుతం ఒక రిపోర్టర్‌గా మీ అందరి దీవెనలతోనే ముందుకు సాగుతూ ఉన్నాను ఇంత గొప్ప అభిమానం నాపైన చూపించినందుకు మీ అందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలుపుతూ మీ తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండలాధ్యక్షుడు

# పెద్ది రామకృష్ణ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ప్రజలు అభిమానులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 19:** మంచి మనసున్న వ్యక్తి పిలవగానే పలికే స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన వ్యక్తి షాద్ నగర్ యువకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న మంచి వ్యక్తి వ్యాపారవేత అన్న పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న షాద్ నగర్ పట్టణానికి చెందిన పెద్ది రామకృష్ణ గారికి జన్మదిన సందర్భంగా హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు.మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ అభిమానులు షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.



# పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన





**• మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి • రైతు భరోసా నిధులు త్వరలో పూర్తిస్థాయిలో జమ • కూసుమంచిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్ 19:** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగానే ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. **అభివృద్ధి పనుల వివరాలు:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... నర్సింహులగూడెం గ్రామంలో నర్సింహులగూడెం నుండి గైగోల్లపల్లి వరకు రూ. 2.51 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 60 లక్షలు, ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు రూ. 60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇండ్లపై ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించడానికి కార్యాచరణ ప్రారంభించామని చెప్పారు. పుర్య తండా గ్రామంలో పుర్య తండా నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు రూ. 76 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ తండాలో రూ. 45 లక్షలతో 21 సిమెంట్ రోడ్లను నిర్మించామని పేర్కొన్నారు. హైత్యతండలో జెడ్పీ రోడ్డు నుంచి హైత్యతండా వయా చింతల తండా వరకు రూ. 1.10 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పోచారం గ్రామం ఎస్సీ ప్రాంతంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి వెల్లడించారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 4.89 కోట్లతో మూడు బీటీ రోడ్లను నిర్మిస్తోందని వివరించారు. కూసుమంచి గ్రామం ఎస్సీ ప్రాంతంలో రూ. 38 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో రూ. 1.20 కోట్లతో ఇప్పటికే వివిధ అంతర్గత రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. కూసుమంచి నుండి అనేక గ్రామాలకు లింక్ రోడ్లు ఇవ్వడం జరిగిందని, రావిచెట్టు తండా వరకు రూ. 1.65 కోట్లతో రోడ్డు నిర్మాణానికి, రూ. 50 లక్షలతో షాదీ ఖానా, రూ. 7.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ. 9 లక్షలతో త్రాగునీటి పనులు పూర్తి చేశామని అన్నారు. **ప్రజా ప్రభుత్వం హామీల అమలు:** ప్రజల దీవెనలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు: పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంపు , మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం **రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత:** రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 10 వేల నుంచి రూ. 12 వేల రూపాయలకు పెంచే కార్యక్రమం గత మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైందని, రాబోయే మూడు, నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాలలో రైతులకు రూ. 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు రూ. 21 వేల కోట్లు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, సన్న వడ్లకు క్వింటాళ్కు రూ. 500 బోనస్ అందించామని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి, కూసుమంచికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని, జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ యుగంధర్, ఖమ్మం ఆర్డీవో నరసింహా రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా వరంగల్

**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్19:** ప్రజల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా వరంగల్ నీ మరుదామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లాను క్షయ (టీబీ) రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, టీబీ అలర్ట్ ఇండియా సంయుక్తంగా కీలక కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన ఈ అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లల్లో క్షయ వ్యాధి నివారణపై దృష్టి సారించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ...క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి అని, దీని ప్రాబల్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు క్షయ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలని కోరారు. పెద్దలలో వ్యాధి లక్షణాలను త్వరగా గుర్తించగలిగినప్పటికీ, చిన్నపిల్లలలో గుర్తించడంలో జాప్యం జరుగుతుందని, దీనివల్ల చాలామంది పిల్లలు క్షయతో మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడంపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని డాక్టర్ సాంబశివరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యం క్షయ నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమష్టి కృషి ద్వారా వరంగల్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి జరుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సంక్షేమ శాఖాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవోలు, క్షయ నియంత్రణ సిబ్బంది, డిప్యూటీ డెమో, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, ఆశా నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు. టీబీ అలర్ట్ ఇండియా తరపున స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిభా, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్, సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



## సీఎం మంత్రి ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రారంభించారు.

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావుకు ఘన సన్మానం....

**తొలి అక్షరం/జగిత్యాల జూన్ 19:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనం స్టాఫ్ రిపోర్టర్ మేనేని రవీందర్ రావు ను పెన్షన ర్స్ సభ్యు లు , మిత్రులు గురువారం స్థానిక మనం జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు . టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ లో బుధవారం నిర్వహించిన మహాసభ అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా దేవర సంజీవరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవీందర్రావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని కొనియాడారు. పెన్షనర్ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ రావు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వడకాపురం శ్రీనివాస్, జవహర్ విద్యా మందిర్ కరస్పాండెంట్ జగన్మోహన్రావు, రత్నయ్య, మాజీ ఎంపిటిసి శంకరన్న తదితర మిత్రులు శాలువాతో రవీందర్ రావును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు క్రీడా పోటీలు

**తొలి అక్షరం/మంథని:జూన్19:** తెలంగాణలోని స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశాలకు మంథని క్రీడా మైదానం లో నిర్వహించిన క్రీడా పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం రోజున ప్రారంభించారు. హకీమ్ పేట, కరీంనగర్,ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాలకు కొరకు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆద్వర్యంలో అర్హులైన విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో జూన్ 25,26వ తేదిల్లో పోటీలు ఉంటాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీసి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోటిల్లో 20మంది పోల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్,మంథని మండల కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్,దొమ్మటి రవి,అవధానుల మాధురి, సమ్మయ్య,సీఆర్పీలు రాధిక, స్వప్న,తదిరరులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**• తొర్రూరులో విస్తృత కార్యక్రమాలు**

**• పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా "యోగ సంగమం"**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)జూన్19:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పలు యోగాభ్యాస కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం అమ్మాపురం రోడ్డులోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ఆవాస విద్యాలయంలో విద్యార్థులందరిచే యోగాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. కిరణ్ కుమార్ తో పాటు యోగా శిక్షకులు మురళీకృష్ణ పాల్గొన్నారు. ఇదే విధంగా,కస్తూర్బా గాంధీ బాలికల ఆవాస పాఠశాలలో ఏర్పాటు చేసిన మరో యోగాభ్యాస కార్యక్రమంలో డాక్టర్ పి.కిరణ్ కుమార్ తో పాటు యోగా శిక్షకురాలు స్పందన బాలికలకు శిక్షణ ఇచ్చారు. అంతేకాకుండా, తొర్రూరులోని అల్పసంఖ్యాక వర్గాల బాలికల ఆవాస పాఠశాలలో విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారిచే యోగాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కూడా డాక్టర్ పి. కిరణ్ కుమార్ మరియు మురళీకృష్ణ పాల్గొని మార్గనిర్దేశం చేశారు. **జూన్ 21న "యోగ సంగమం":** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా, ఈనెల 21న అమ్మాపురం రోడ్డులోని నితిన్ ఫౌండేషన్ భవనం నందు "యోగ సంగమం" పేరుతో ఒక ప్రత్యేక యోగాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించినందుకు ఆమెకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ "యోగ సంగమం" కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, యోగా సంస్థలు, యువజన సంఘాలు, వాకర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్స్, స్థానిక కళాశాలలు, పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు, మరియు ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.